అతను మంచివాడు చాలా మంచివాడు. ఉత్త మంచివాడే అయితే ఫరవాలేక పోయేది. ఈలోకం మలచినట్లుగా మారిపోయి ఉండేవాడు. కానీ మంచితనంతో పాటు తనవంటూ కొన్ని స్థిరమైన అభిప్రాయాలూ నమ్మకాలూ ఉన్న మనిషతను.

* * * *

వేలాది భవనాలతో, దుకాణాలతో, కార్యాలయాలతో, పలురకాల ఆరాటాలతో పరుగులు పెట్టే మనుషులతో, దుమ్ముతో ధూళితో, వాహనాల రొదలతో, అంతులేనంత కల్మషంతో కిటకిటలాడుతూన్న ఆ నగర వీధుల గుండా నడచి పోతున్నాడతను.

ఆ నడకకొక గమ్యం లేదు. లక్ష్యం లేదు. ఎక్కడికి పోవాలి? ఎందుకు పోవాలి అన్న ఆలోచనలేదు. నడుస్తూ ఉన్నాడు. అంతే

యాంత్రికంగా, వేగంగా, లయబద్ధంగా కొనసాగుతూంది.

ఇంటినుంచి బయలుదేరడమే బాణంలా దూసుకొచ్చాడు. అప్పటి నుంచీ ఆ నడక అలా సాగుతూనే ఉంది.

అతని మస్తిష్కం నిండా తేనెటీగల్లా అవ్వే ఉన్నాయి. ఆలోచనలు! హృదయాన్ని పట్టి పట్టి కసిగా పిండుతున్నట్లు ఒకటే ఆవేదన!



ఈ బాధను అర్థం చేసుకునే హృదయం ఈ ప్రపంచంలో లేకపోవచ్చేమో కానీ ఈ బాధకు మాత్రం అర్థం ఉంది. కారణం ఉంది.

టక్ టక్ టక్ టక్ టక్....

* * * *

స్కూలు పిల్లలు రోడ్ క్రాస్ చేస్తున్నారు. ఒక నిమిషం ఆగవలసి వచ్చింది.

ఆగిపోయాడు.

బతుకంటే అంతే. ఎక్కడో ఒక చోట ఆగిపోవలసిందే. ఆ పిల్లలు ముందుకు పోతున్నారు. నరకంలోకి-జీవితంలోకి. ఈ లోకమెంత భయంకరమైనదో వాళ్ళకి ఇప్పుడిప్పుడే అర్థం కాదు.

"ఆగే బతో' అంటూ రిక్షావాలా తోసుకుంటూ వెళ్ళిపోయాడు. మళ్ళీ అతను ముందుకు నడిచాడు.

* * *

నాలుగో తరగతి చదువుతుండగా కాబోలు శాంతి టీచర్ చెప్పేది-

"చూడండి. చెడ్డ పిల్లల్ని ఎవ్వరూ మెచ్చుకోరు. అందరూ తిడతారు. అమ్మా నాన్నా కూడా కొడతారు. 'ఛీ ఛీ నువ్వు చెడ్డ పిల్లవాడివి' అంటారు. మంచి పిల్లలను అందరూ మెచ్చుకుంటారు. అమ్మా నాన్నా, ఇరుగూ పొరుగూ, టీచర్లు .... అందరూ ప్రేమగా చూస్తారు. మంచిపిల్లలే పెద్దవాళ్ళయ్యాక గొప్పవాళ్ళవుతారు. ఇప్పుడు చెప్పండి. మీరు మంచి పిల్లలవుతారా? చెడ్డ పిల్లలవుతారా?" అని అడిగేదామె.

"మంచిపిల్లలమవుతాం టీచర్" అందరూ ముక్త కంఠంతో చెప్పేవారు.

"అమ్మా నాన్నా చెప్పేది బుద్ధిగా వినాలి వాళ్ళు ఏది చేయమంటే అది చేయాలి.... ఎవ్వరితో పోట్లాడకూడదు.... అందరితో స్నేహంగా ఉండాలి.... ఎప్పుడూ అబద్ధాలు మాట్లాడకూడదు...." ఇలాంటివన్నీ మంచిపిల్లలు చేయవలసిన పనులని చెప్పేదామె. వాటిని తు. చ. తప్పక ఆచరించే వాడతను.

పెద్దవాడయ్యాక మంచి చెడుల గురించి మరింత విశాలమైన భావనలు చోటు చేసుకున్నాయి. కులమతాలతో మనుషుల్ని వేరు చేసి చూడకూడదు. కట్నం తీసుకోకూడదు. లంచం తీసుకోకూడదు. ఎవ్వర్నీ బాధ పెట్టకూడదు. ఎవరికీ అన్యాయం చేయకూడదు- తనంత తానుగా నిర్ణయించుకున్న మంచి పనులివి.

డిగ్రీ పూర్తయ్యాక ఒక ప్రభుత్వ సంస్థలో వెంటనే ఉద్యోగం దొరికింది. కొత్త ప్రదేశం, కొత్త పరిచయాలు, సరికొత్త స్నేహాలు.

ఆ దశలోనే పార్వతి పరిచయమైంది ఒక పక్కింటి అమ్మాయిగా. ఆ పరిచయం ప్రేమగా మారింది. కానీ పెళ్ళి దగ్గరికి వచ్చేసరికి ఒక పెద్ద ఆటంకం.

* * * *

నిలచిఉన్న బస్సుని ఢీకొనబోయి క్షణంలో నిలదొక్కుకున్నాడు. వాహనాల హారన్ల మోతతో ఆ ప్రదేశం మార్మోగిపోతోంది. ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఒక్కటే హోరు. ఎలాగో వాటిని తప్పించుకొని ముందుకు సాగిపోయాడు.

టక్ టక్ టక్ టక్ టక్ టక్....

"ఆ కులం తక్కువ పిల్లను చేసుకోవడానికి చచ్చినా నేనొప్పుకోను" గొంతు చించుకుని అరిచాడు తండ్రి.

"పాతికవేల కట్నంతో నీకు పిల్లను చూస్తుంటే ఆ దిక్కుమాలిన దాన్ని చేసుకుంటానంటావా?" అతని తల్లి గగ్గోలు పెట్టింది.

అన్నదమ్ములుకూడా ఒప్పుకోలేదు? అయినా సరే అతడు తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. శాంతంగా తల్లిదండ్రులను ఒప్పించడానికి ప్రయత్నించాడు.

"నీ ఇష్టం. నీకు అంతగా ఉబలాటం ఉంటే దాన్నే చేసుకో. కానీ మళ్ళీ ఈ ఇంట్లో అడుగు పెట్టకు. నా ఆస్తిలో- వాటా కావాలని అడక్కు" తన అంతిమ నిర్ణయంగా చెప్పాడతని తండ్రి.

ఆస్తిపాస్తులకంటే ప్రేమ గొప్పది.

ఇంటినుంచి శాశ్వతంగా సంబంధం తెంపేసుకున్నాడు ప్రేమ కోసం, ప్రేమించిన పార్వతి కోసం.

ఆ తర్వాతే నిజమైన జీవితంలోకి అడుగుపెట్టాడు.

* * *

టక్....టక్....టక్....టక్....టక్....

అతని అడుగుల చప్పుడు మరింత వేగాన్ని పుంజుకుంది.

* * *

ఒక సంసారిగా తన బాధ్యతల్ని ఏమాత్రం విస్మరించకుండా తన వ్యక్తిగత జీవితాన్ని నిర్మించుకుంటున్నాడు. సిన్సియారిటీకి, నిజాయితీకి మారు పేరులా తన ఉద్యోగ ధర్మాలను నిర్వర్తిస్తున్నాడు.

ఉద్యోగంలో చేరిన ఏడాదికి-

"నీ వల్ల ఆఫీసులో అందరికీ ఎంత ఇబ్బందిగా ఉందో తెలుసా?" అని కొలీగ్ రామకృష్ణ అనేసరికి ఆశ్చర్యపోయాడు.

"నా వల్ల ఇబ్బందా? నేనేం చేశాను." ఆశ్చర్యంగా అడిగాడు.

ఇంకా ఏం చేయాలి? నువ్వు తినవు ఇంకొకర్ని తిననీయవు. ఇలాగైతే నెగ్గుకు రాలేవు. అయినా నీకిప్పుడు అర్థం కాదులే. ట్రాన్స్ఫర్ల మీద ట్రాన్స్ఫర్లు చేసినప్పుడు కాని నీకేమీ అర్థం కాదు...." నిష్ఠురంగా అన్నాడతను.

ట్రాన్స్ఫర్ల మీద ట్రాన్స్ఫర్లు చేయకముందే అతనికి పూర్తిగా అర్థమయ్యింది.

తనను అమేధ్యం తినమంటున్నారు. పక్క వాళ్ళు, పై అధికారులు అది తినడానికి తగిన వీలుని కల్పించమంటున్నారు. అక్రమమూ, అవినీతికరమూ అయిన కాగితాల మీద కళ్ళు మూసుకుని సంతకాలు పెట్టమంటున్నారు.

చచ్చినా సరే తానలా చేయలేడు.

అందుకే—ఉద్యోగంలో చేరిన ఏడాదిన్నరకే మొదటి ట్రాన్స్ఫర్ ఆర్డర్ చేతికొచ్చింది.

'సరిగా పని చేయడు', 'సుపీరియర్స్‌తో విధేయంగా మెలుగడు', 'చురుకుదనం లేదు' వంటి రిమార్కులు పై అధికారులకి వెళ్ళడం మొదలయ్యాయి.

ట్రాన్స్ఫరయి వచ్చిన కొత్త ప్రదేశంలో తను అత్యంత నిజాయితీతో వ్యవహరిస్తున్నం

# కె. ఆదర్శసామ్రాట్

# 'ఆక్రందన'

చుకు గాను ఆక్కడి ఆఫీసరే స్వయంగా మంద లించాడు.

"వెంకట్రావు గారి దరఖాస్తు మీద సంతక మెందుకు పెట్టలేదు?" తీక్షణంగా అడిగాడా ఆఫీసరు.

"సార్. నిజానికి ఆ ల్యాండ్ అతనికి చెందినది కాదు. అందులో ఎకరంన్నర భూమి గవర్నమెంటుది." నిదానంగా జవాబిచ్చాడు.

"డామిట్. నేను చేయమని చెప్పాక కూడా ఎందుకు చేయలేదు?" ఆఫీసర్ గాండ్రించాడు.

"అది ఇల్లీగల్‌గా ఉంది కాబట్టి నేను చేయను." ఖండితంగా చెప్పాడతను.

మరో నెల తిరక్కముందే అతనికి ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ చేతికొచ్చాయి.

* * *

నడుస్తున్న అతన్నెవరో చేయిపట్టి పక్కకు లాగారు. ఫైరింజన్ గంటలు కొట్టుకుంటూ దూసుకుపోయింది.

"బ్లూసార్ హోటల్ కాలిపోతుందట" ఎవరో అంటున్నారు.

"ఈ దేశమే కాలిపోతుంది. దాన్నెవరు ఆర్పుతారు?" గుండెలో మాట గొంతులోనే ఆగిపోయింది.

తనను పక్కకు లాగిన వ్యక్తికి థ్యాంక్సయినా చెప్పకుండా ముందుకు నడిచిపోసాగాడు.

టక్‌టక్ టక్‌టక్ టక్‌టక్....

* * *

"నువ్వింత భయస్తుడి వనుకోలేదోయ్!" అన్నాడు హెడ్ గుమాస్తా. అప్పటికి అది తన అయిదవ మజిలీ.

"వాట్ డు యూ మీన్?" అర్థంకాక అడిగాడు.

"లేకపోతే ఏమిటోయ్? మేమంతా మను షులం కాదా? మేమంతా తీసుకోవడం లేదా? నీకే ఎందుకంత భయం?- మరీ ఇంత పిరికితనం పనికిరాదు."

"వాట్ నాన్సెన్స్ యు ఆర్ టాకింగ్! ఇంకోసారి ఆ మాట అన్నారంటే పళ్ళు రాలగొడతాను. బి కేర్‌ఫుల్. నేను కాదు పిరికివాణ్ణి. మీరు.... మీరే అసలైన పిరికివాళ్ళు. మీరే భయపడుతున్నారు నన్ను చూసి..." దాదాపు హెడ్ గుమస్తాని కొట్టినంత పనిచేశాడు.

ఎందుకో మరి తననెవరైనా పిరికివాడని, అంటే అతనికి చాలా కోపమొస్తుంది. తన మంచితనాన్ని, తన నిజాయితీని చేతకానితనంగా, పిరికితనంగా ఎందుకర్థం చేసుకుంటారు వీళ్ళంతా?

ఇన్ని జరిగినప్పటికీ అతడు తన స్థయిర్యాన్ని కోల్పోలేదు. ఎవ్వరేమనుకున్నాసరే తను మనస్ఫూర్తిగా విశ్వసించే అభిప్రాయాలను ఎట్టి పరిస్థితులలోనూ అతడు విడిచిపెట్టదలుచుకోలేదు.


* * *

రైల్వే క్రాసింగ్ అడ్డమొచ్చింది. అనిశ్చితంగా ఆగిపోయాడు. అతడాగిన రెండు క్షణాలకే రైలు రొద చేసుకుంటూ దూసుకుపోయింది.

గేటు తీశారు- మళ్ళీ చలనం.... టక్ టక్ టక్ టక్ టక్ టక్....

* * *

ఆఫీసు విషయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురౌతున్నా, కుటుంబ జీవితం మాత్రం సాఫీగా సాగిపోతుంది. అందుకే అతడు ప్రశాంతంగా, ఆనందంగా ఉండగలుగుతున్నాడు. ముత్యాల్లాంటి ముగ్గురు పిల్లలు! ప్రేమగా, లాలనగా చూసే భార్య!




## చేదు విషం

భార్య : మన టామీ పాలు తాగడం లేదండి.

భర్త : అందులో వేపపువ్వు కలిపావేమోనని అనుమానం వస్తుంటుంది.

—వి. నాగేశ్వరరావు

ఉద్యోగంలోచేరి పదిహేనేళ్ళు పూర్తయ్యింది.

అంత కాలమూ అతనిపై అధికారులు అతన్నొక ఫుట్‌బాల్ లాగా ఆడుకున్నారు. ఏ ఊర్లోనూ అతన్ని రెండేళ్ళ కంటే ఎక్కువ కాలం ఉండనివ్వలేదు. ట్రాన్స్ఫర్లు చేస్తూనే వచ్చారు. ఎప్పటికప్పుడు మందలిస్తూనే వచ్చారు. అన్నిటికంటే ఘోరమైనది ఏమిటంటే అన్నేళ్ళ సర్వీసు ఉన్నప్పటికీ అతనికి ఎలాంటి ప్రమోషనూ ఇవ్వకపోవడం! అతని తర్వాత జాయిన్ అయిన వాళ్ళకి, అతని కంటే తక్కువ అర్హతలు ఉన్న వాళ్ళకి పెద్దపెద్ద ప్రమోషన్లు వచ్చాయి. అతనికి మాత్రం రాలేదు.

ఎందుకొస్తుంది?

అతనెప్పుడైనా అధికారులకు లంచం తినిపించాడా? వాళ్ళ ఇంటి చుట్టూ నౌకర్లలాగా ప్రదక్షిణలు చేశాడా? పార్టీలు ఇచ్చాడా? కాకాపట్టాడా? మరి ఏదీ చేయకుండా ప్రమోషన్ ఎందుకొస్తుంది?

"నా బతుకింతే కాబోలు" అని నిరాశపడి ఊరుకోలేదతను.

ఇన్నేళ్ళూ ఉపేక్షించాడు.

"ఇంకో రెండేళ్ళు....ఇంకో మూడేళ్ళు ఇంకో ఐదేళ్ళు.... ఈ వ్యవస్థ మారిపోతుంది. తన అవస్థ తీరిపోతుంది. అప్పుడు తనలాంటి నిజాయితీ పరులకు మంచిరోజులు ఆగమిస్తాయి" అనుకుంటూ అన్నేళ్ళూ నిరీక్షించాడు. ఇంత జరిగాక ఇప్పుడిక ఉపేక్షించి లాభం లేదని తిరుగుబాటుకు సన్నద్ధమయ్యాడు.

తనకు ఇన్నేళ్ళ సర్వీసు ఉన్నప్పటికీ తగిన ప్రమోషన్ ఎందుకివ్వలేదో, ఏ ప్రాతిపదికమీద తన తర్వాత వారికి ప్రమోషన్లిచ్చారో- కోర్టు ద్వారా తేల్చుకుందామనే నిశ్చయం తీసుకున్నాడతను.

అంతే !

ఆ వార్త బాంబులా పేలి పనిచేసింది.

ఆఫీసు మేఘాల మీద డైరక్టర్స్ బోర్డు

## "మృత" సంజీవిని

సీత : నాథా ! ఇదిగో ఉగాది పచ్చడి స్వీకరించండి.

రాముడు : మృత సంజీవిని తెమ్మనీ మన హనుమని పంపాను. రాగానే తీసుకుంటాను.

-వి. నాగేశ్వరరావు

ఫిటింగ్ జరిగిపోయింది. వెంటనే అతనికి ప్రమోషన్ ఇవ్వబడింది. డిపార్టుమెంటు పరువు ప్రతిష్టలు కోర్టు వరకూ వెళ్ళకుండా గుట్టుగా కాపాడబడ్డాయి.

అంతవరకూ అతణ్ని బొంగరంలా తమ ఇష్టం వచ్చినట్లు తిప్పిపారేసిన అధికారులు ఈ దెబ్బతో ఠారెత్తిపోయారు. -అతడంటే ఓ విధమైన వణుకు పుట్టసాగింది. అయినాసరే సమయం వస్తే అతణ్ని అధః పాతాళానికి త్రొక్కేయాలనే అభిప్రాయం మాత్రం బలంగా వాళ్ళ మనసుల్లో పాతుకుపోయింది.

అవును మరి. అధికారులు అవమానాల్ని సహిస్తారా?

* * *

చూస్తూ నడవకపోవడం వల్ల గుంతలో పడిపోయాడు. ఎడమకాలు కాస్త చీలుకుపోయింది. అయినా నెప్పిగా అన్పించడం లేదు. మనసుకి తగిలిన గాయం ముందు ఇదెంతని?....లేచి మళ్ళీ నడవసాగాడు.

టక్ టక్ టక్ టక్ టక్ టక్....

* * *

ఇప్పటికి సరిగ్గా ఆరు నెలల క్రితం దేశంలో ఎమర్జెన్సీని విధించారు. ఎమర్జెన్సీ వల్ల దేశం ఎంత బాగు పడుతుందో ఏమో కానీ తను మాత్రం సర్వనాశనమయ్యాడు.

బ్రహ్మాండమైన ఉచ్చు పన్నారు తన చుట్టూ. అమాయకంగా అందులో చిక్కుకుపోయాడు.

ఆఫీసులో—తన పనిలో పూర్తిగా నిమగ్నమయి ఉండగా వచ్చాడు-ఆ వ్యక్తి! ఏభై ఏళ్ళుంటాయతనికి.

"రామ్మూర్తి పంపించాడు నన్ను."అన్నాడు.

"కూర్చోండి. ఏం సంగతి?" అడిగాడతను. రామ్మూర్తి తన స్నేహితుడు.

"ఈ ఉత్తరం మీకిమ్మన్నాడు." అంటూ ఒక కవరు తీసి అందించాడు.

కాన్నందుకుని విప్పాను దాంట్లో ఉత్తరానికి బదులుగా వందరూపాయల నోట్ల కట్టలు ఉన్నాయి.

"వాటీజ్ దిస్?" కనుబొమ్మలు ముడిచి కోపంగా అడిగాడు. వెంటనే వాటిని అతని మొహం మీదికి విసరబోయాడు. మెరుపులాగా ప్రత్యక్షమయ్యారు- మరో ఇద్దరు వ్యక్తులు. డబ్బులు విసరడానికి ఎత్తిన అతని చేతుల్ని అలాగే పట్టుకున్నారు.

అతనేం చెప్పినా విన్పించుకోలేదు.

"ఫలానా సత్యమూర్తి అనే వ్యక్తి లంచం తీసుకుంటూ ఉండగా అవినీతి నిరోధన శాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు."మర్నాడు అన్ని పేపర్లలోనూ ఆవార్త ప్రచురింపబడింది.

* * *

చూసుకోకుండా ఒక స్త్రీని తోసుకుంటూ ముందుకెళ్ళిపోయాడతను.


# ఆహారం మరియు పోషకాహార కార్యక్రమాలు

# రక్తలేమి (ఎనీమియా)

ఐరన్ (ఖనిజం) లోపించిన కారణంగా రక్త లేమి సంభవించటం స్త్రీలలో సామాన్యంగా కానవచ్చే సమస్య. కొద్దిపాటి శ్రమకే శ్వాస కష్టమవటం, ఎక్కువగా అలసిపోవటం, పిల్లలలో చురుకు పాలు తగ్గడం, కళ్ళు, పెదిమలు, నాలిక పేలవంగా ఉండటం, రక్త లేమికి లక్షణాలు. పని చేసే సమర్థత తగ్గిపోవటం, గర్భస్త శిశువుకు రోగం సంప్రాప్తించే ప్రమాదమున్నందున సమయానికి ముందే ప్రసవించటం మరియు ఆరోగ్యానికి సంబంధించిన ఇతర సమస్యలు రక్తలేమి కారణంగా సంభవించవచ్చును. అంతేగాక అంటురోగాలు వచ్చే ప్రమాదము కూడా ఉంది.

ఉత్తమ మిశ్రమాహారాన్ని భుజించటం ద్వారా రక్త లేమిని అరికట్టవచ్చును. గోధుమ, జొన్న, బాజ్రా, రాగి, దంపుడు బియ్యం, మొలకెత్తుతున్న దినుసులు. నల్లవి, తెల్లవి నువ్వులు, ఖర్జూరం, బెల్లం, పాలకూర, మెంతికూర, తోటకూర, ఆవకూర వంటి ఆకు కూరలను మీ దైనికాహారంలో చేర్చండి.

మలేరియా, నుసి పురుగు పట్టటం కూడా రక్త లేమికి కారణమవవచ్చును. మీ ఇంటి పరిసరాలలో దోమలను లేకుండా చేసినప్పుడు మలేరియాను, శుచి శుభ్రతలను పాటించటం, మరుగు దొడ్లను ఉపయోగించటం, స్వచ్ఛమైన నీటిని త్రాగటం ద్వారా నుసి పురుగు పట్టటాన్ని అరికట్టవచ్చును.

ఆహార విభాగం
(భారత ప్రభుత్వం)

davp cs|502

"ఏమయ్యా- కండ్లు కన్పిస్తలేవ్?" తిట్లందు కుందామె.

"నాకు కాదమ్మా. ఈ దేశానికి, ఈ దేశం లోని న్యాయస్థానాలకి. ఈ దేశంలోని న్యాయ మూర్తులకు....వాళ్ళకు కన్పించడం లేదు కళ్ళు." అనకుండానే ముందుకి సాగిపోయాడు.

టక్‌టక్ టక్‌టక్ టక్‌టక్....

వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి అతని పనిని చేసి పెట్టమని తనని అర్థించాడట. అందుకు గాను మూడువేల రూపాయల లంచం అడిగాడట. అతను ఇచ్చాడట. ఇస్తూ ఉన్న సమయంలోనే అవినీతి నిరోధక శాఖ అధికారులు తనను పట్టుకున్నారట. వాటే గ్రేట్ జోక్.

"ఇది అబద్ధం" అని గొంతు చించుకొని అరిచాడతను. నిజమే మిటో కూడా అరచి చెప్పాడు. అంతా అరణ్యరోదనమే అయ్యింది. అంత గట్టిగా బిగించారు ఉచ్చు.

చేయనినేరం ఋజువు కాగానే ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. బాధగా, భారమైన హృదయంతో ఇంటికొచ్చాడు. ఉద్యోగం పోవడం కంటే, మచ్చపడి పోవడం చాలా బాధగా ఉంది. భవిష్యత్ అంతా శూన్యంలా కన్పిస్తుంది.

ఎదుగుతున్న పిల్లలతో.... వాళ్ళ చదువులు.... వాళ్ళ జీవితం.... ఏమయిపోతుంది ఈ సంసారం? జీవితంలో మొట్టమొదటిసారిగా అతనికి భయంలాంటి భావం ఆవహించింది.

* * *

"భౌ భౌ. భౌ భౌ' ఒక కుక్క పిల్ల అతనికి దగ్గరగా వచ్చి మళ్ళీ ఏమనుకుందో దూరంగా వెళ్ళిపోయింది. నగర వాతావరణానికి దూరమౌతున్నాడు. ఎన్నో మైళ్ళ దూరం నడచి వచ్చేశాడు. ఇంకా నడుస్తూనే ఉన్నాడు- ఎక్కడా ఆగకుండా.

టక్ టక్ టక్ టక్ టక్ టక్....

* * *

భార్య నుంచి ఓ రవ్వంత ఓదార్పు లభిస్తుందని అతను ఆశించాడు. సత్యం కోసం బతికి ఓడిపోవడం కూడా ఒక విజయమేనని ఆమె అంటుందనీ, అలా ఆమె అనాలనీ ఆతృత పడ్డాడు.

"మీరు నిజంగానే చాతకాని వారండీ," అంది తన గురించి అన్నీ తెలిసిన భార్య

"పార్వతీ" ఆవేశంగా అరిచాడు.

"లేకపోతే ఏమిటండీ? ఏ మిచ్చాయి మీ నీతీ నిజాయితీ? మీ తోటి ఉద్యోగస్థులంతా ఎంతెంత కూడబెట్టుకున్నారో చూశారా? మీకే ఎందుకీ చాదస్తాలు? చూడండి. ఇప్పు డేమయ్యిందో? దిక్కుమాలిన పక్షుల్లా తయారయ్యాం దీని కంతటికీ మీరే కారణం. మీ చేతుల్తో మీరే చేసుకున్నారు.... అధికారులతో కాస్త మంచిగా ఉంటే ఏం పోయింది? ఇలాంటి దుర్గతి మనకు పట్టేదా?...

మాట్లాడినంత సేపు ఆమెను మాట్లాడనిచ్చాడు. ఇరవయ్యేళ్ళు తనతో కాపురం చేసి, తన కష్ట సుఖాలను పంచుకున్న తన భార్య మనో భావాలు ఇవా? అతను నమ్మలేక పోయాడు.

"పార్వతీ నువ్వు కూడా అదే మాట అంటు న్నావా? గొంతు పెగుల్చుకుని, గుండె చీల్చుకుని ఎలాగో అడగ గలిగాడు, ఆఖర్న.

"నేనే కాదు. ఎవరైనా అదే మాట అంటా రండీ.

ఇన్నాళ్లూ మీరేమీ కూడబెట్టకపోయినా 'ఆయన గొప్ప నిజాయితీపరుడు' అని చెప్పుకుని సంతోషించేదాన్ని. ఇప్పుడందుకు కూడా అదృష్టం లేదు. ఛీ ఛీ. పెళ్ళాం పిల్లల్ని ఎలా సుఖపెట్టాలో తెలీదు మీకు. అంత చాతకాని వాళ్ళు అసలు పెళ్ళెందుకు చేసుకున్నారు?...." పైటకొంగు కళ్ళకద్దుకుంటూ బావురుమని ఏడ్చిందామె!

భార్య అన్న ఒక్కొక్క మాట గొడ్డలి దెబ్బలా తగిలాయతని మనసుకి. జీవితపు నలభయ్యోవడిలో అతనికి ఏడుపొచ్చింది. హృదయ విదారకమైన ఏడుపు' మోచేతుల్లో తలదాచుకుని మనసారా ఏడ్వాలనుకున్నాడు.

"పిరికివాళ్ళలా అలా ఏడుస్తారేం?" కోపంగా అరచి భార్య లోపలికి వెళ్ళిపోయింది.

వెయ్యివోల్టుల కరెంటు షాకు తగిలినట్లయ్యింది. 'పిరికివాళ్ళలా....' తన భార్య. తను ప్రాణప్రదంగా ప్రేమించిన తన భార్య.... కూడా అదే మాట అంది. దాన్ని జీర్ణించుకోలేక పోయాడు. విసురుగా లేచి రోడ్డుమీదికి వచ్చాడు.

రోడ్డు మీదికి వచ్చింది మొదలు అతనలా నడుస్తూనే ఉన్నాడు.

టక్ టక్ టక్ టక్ ట......క్.

అడుగుల చప్పుడు ఆగిపోయింది. ఊరికి దూరంగా వచ్చేశాడు. పడమటి గగనంలో సూర్యుడు అస్తమిస్తున్నాడు. అక్కడంతా ప్రశాంతంగా ఉంది. *

## ఉగాది

ఉగాది పండుగలు
ఎన్నెన్నో వస్తున్నాయి!
అయినా-
ఏముందిరా కొత్తదనం?
అంతా చేదు నిజం!
వరదలొచ్చి పేదవాడిని
నిరుపేదను చేశాయి!
విషవాయువు ఆవహించి
మనిషి ప్రాణాలు తీసింది!
ఎక్కడ చూచినా-
కరువు కాటకాలు
దోపిడీలు హత్యలు
గంజి మెతుకులు నోచుకోని
నిరుపేదకు పరమాన్న మెందుకు?
ఆకాశాన్ని అంటుతున్నాయి రేట్లు!
నాయకులు దోచుకుంటున్నారు ఓట్లు!
ప్రజలు పడుతున్నారు పాట్లు!
తీపి, పులుపు, చేదుల ఉగాది పచ్చడే....
మనిషి జీవితం ఆనాడు!
చేదు ఒక్కటే మనిషి జీవితం ఈనాడు!
ఉగాది పండుగ ఉన్నవాడికే!
లేని వాడికి పండుగే దండగ!

—పచ్చిగోళ్ళ సుధ

